GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 259 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం : మే 11-2024 | పేజీలు : 3

తీహార్ జైలు నుంచి విడుదలైన సీఎం కేజ్రీవాల్

టీ మీడియా, మే 10,ఢిల్లీ :
ముఖ్యమంత్రి అరవింద్ శుక్రవారం తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. మద్యం పాలసీ కేసులో ఆయన అరెస్టైన ఆయనకు సుప్రీం కోర్టు నేడు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1వ తేదీ వరకు ఈ మధ్యంతర బెయిల్ వర్తిస్తుందని, తిరిగి జూన్ 2న లొంగిపోవాలని భారత అత్యున్నత న్యాయస్థానం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మద్యం పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. నాటి నుంచి ఆయన జైల్లో ఉన్నారు. కేజ్రీవాల్‌కు బెయిల్ రావడంపై పలువురు నేతలు స్పందించారు. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ రావడం సంతోషంగా ఉందని, సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ట్వీట్ చేశారు. ఈ తీర్పు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. కేజ్రీవాల్ విడుదల కేవలం న్యాయానికి ప్రతీక మాత్రమే కాదు%శా% ఇది ఇండియా కూటమికి బలం అన్నారు. ఎన్నికలను క్లీన్ స్వీప్ చేసే దిశగా తమకు బలాన్ని ఇస్తుందన్నారు.

కోడ్ ఉల్లంఘనలపై చర్యలేవి..?

- ప్రశ్నార్థకంగా ఎన్నికల కమిషన్ విశ్వసనీయత
- పాలకపక్షంపై ఈగ వాలనివ్వదు
- ఇసి పనితీరుపై సడలుతున్న విశ్వాసం
- ఇ-మెయిల్‌కూ స్పందన ఉండదు

టీ మీడియా,మే10, న్యూఢిల్లీ :
ఎన్నికల కమిషన్ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి పాలక పక్షానికి వ్యతిరేకంగా ఎన్ని ఫిర్యాదులు అందుతున్నా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాల నేతలపై అందిన ఫిర్యాదులపై ఆఘమేఘాలపై స్పందించే ఇసి..అధికార బిజెపి నేతలపై అందే ఫిర్యాదులపై మీనమేషాలు లెక్కిస్తూ దాటేస్తుండటంతో రాజ్యాంగ సంస్థపై క్రమేపి విశ్వాసం సన్నగిల్లుతోంది. ఇసి ప్రారంభించిన సీవిజిల్ యాప్ పనితీరు దారుణంగా ఉంది. అందులో ఫిర్యాదులే నమోదు కావడం లేదు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై సీవిజిల్ యాప్, నేషనల్ గ్రీవెన్స్ రెడ్‌రెసల్ సిస్టమ్ (ఎన్‌జిఆర్‌ఎస్) ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ఇసి పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తోంది. కానీ ఈ రెండూ పని చేస్తున్న దాఖలాలు లేవని 'స్కోల్' పోర్టల్ తేల్చింది. ఒకవేళ ఫిర్యాదును స్వీకరించినా స్పందన పేలవంగా ఉంటోందని తెలిపింది.

మరి కోడ్ ఉల్లంఘలను గురించి ఎవరికి చెప్పుకోవాలి

కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తూ, ముస్లిం మైనారిటీలను కించపరుస్తూ ప్రధాని నరేంద్ర మోడీ గత నెల 21న రాజస్థాన్‌లోని బన్స్‌వారాలో చేసిన ఎన్నికల ప్రసంగానికి సంబంధించిన వీడియోను పూనేకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అంకిత్ శుక్లా చూశారు. ఆయన గతంలో ఎన్నడూ ఎన్నికల కమిషన్‌కు లేఖలు రాయలేదు. కానీ మోడీ ప్రసంగాన్ని విన్న రోజు రాత్రే ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఇ-మెయిల్ పంపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన మోడీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 'భారతీయులకు వ్యతిరేకంగా విద్వేషం, మతోన్మాదం అనే విషంతో మనసును నింపుకున్న వ్యక్తిని ఎన్నికల్లో పాలుపంచుకునేందుకు అనుమతించకూడదు' అని అందులో సూచించారు. అయితే శుక్లాకు ఇప్పటి వరకూ ఇసి నుండి సమాధానమే రాలేదు.

హద్దులు దాటినా చర్యలు లేవు

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ అన్ని హద్దులూ దాటి ప్రతిపక్షాలపై నిందారోపణలు చేస్తున్నారు. ముస్లిం మైనారిటీలపై విషం చిమ్ముతున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల రిజర్వేషన్లను రద్దు చేసి వాటిని ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. మరోవైపు ముస్లింలను కించపరిచే వీడియోలను సామాజిక మాధ్యమాలలో బిజెపి ప్రచారంలో పెడుతోంది. ఇంత జరుగుతున్నా ఎన్నికల కమిషన్ కంటికి ఇవేమీ కన్పించడం లేదు. విద్వేష ప్రసంగాలు చెవులకు విన్పించడం లేదు. హిందూత్వ పార్టీ బాహాటంగా కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నా మౌనం వహిస్తోంది. బన్‌స్వారాలో మోడీ చేసిన ప్రసంగంపై బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు ఎన్నికల కమిషన్ నోటీసు పంపింది. అందులో ఎక్కడా మోడీ పేరు లేదు. ముస్లింలను పరాన్నజీవి అయిన కోడిగా చూపుతూ కర్నాటక రాష్ట్ర బిజెపి హ్యాండిల్ ఈ నెల 3న విద్వేషంతో నిండిన ఒక కారికేచర్ వీడియోను పోస్ట్ చేసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుండి 'నిధుల' దాణా అందుకున్న తర్వాత ఆ కోడి ఎస్సీ, ఎస్టీ, ఒబిసి పిల్లలను గూడు నుండి బయటకు తరిమేసినట్లు అందులో చిత్రించారు. ఈ కారికేచర్‌పై ఎన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఇసి పట్టించుకోలేదు. కర్నాటకలో పోలింగ్ పూర్తయ్యే వరకూ వేచి ఉండి, ఆ తర్వాత వీడియోను తొలగించాలని ట్విటర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అంతే తప్ప బిజెపిపై ఎలాంటి చర్యలు లేవు.

పనిచేయని సీవిజిల్

సీవిజిల్ యాప్‌లో పౌరులు చిత్రాలు, ఆడియోలు, వీడియోల ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చు. అయితే ఈ యాప్ ఆండ్రాయిడ్ లేదా ఐఓఎస్ ఫోన్లలో పనిచేయడం లేదు. ఆండ్రాయిడ్‌లో అయితే స్క్రీన్ ఓపెన్ చేసినప్పుడే సమస్య ఎదురవుతోంది. లాగిన్ పేజీలో ఫిర్యాదును నమోదు చేయడం సాధ్యం కావడం లేదు. బన్స్‌వారాలో మోడీ ప్రసంగం విన్న తర్వాత సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించానని ప్రముఖ బిజినెస్ జర్నలిజం వెబ్‌సైట్ సంపాదకుడు ఉజ్వల్ నానావతి తెలిపారు. అయితే అది పనిచేయడం లేదని, స్క్రీన్ ఓపెన్ చేయగానే హ్యాంగ్ అయిందని చెప్పారు. యాపిల్ యాప్ స్టోర్ వెబ్‌సైట్‌లో సీవిజిల్ యాప్‌కు 1.9/5 రేటింగ్ వచ్చింది. 140 మంది యూజర్లు తమ అభిప్రాయాలు తెలియజేశారు. దాని పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు దశల పోలింగ్ పూర్తయిన తర్వాత కూడా సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని 'స్కోల్' తెలిపింది. ఒకవేళ ఫిర్యాదును యాప్‌లో నమోదు చేసినా సమాధానం వస్తుందన్న నమ్మకం లేదు. దీంతో కొందరు అసలు ఆ యాప్ వైపు చూడడమే మానేశారు. మరోవైపు ఇ-మెయిల్స్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నా..ఇసి పట్టించుకున్న దాఖలాలు ఉండటం లేదని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వ్యవస్థాపక సభ్యుడు జగదీప్ చోకర్ చెప్పారు. 2022లో జరిగిన గుజరాత్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై చోకర్, మరికొందరు ఇసికి ఫిర్యాదు చేశారు. కానీ ఫలితం శూన్యం. ఎన్నికలు ముగిసిన నెల రోజుల తర్వాత ఇసి నుండి వారికి సమాధానం వచ్చింది. అమిత్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదని దాని సారాంశం.

ఎన్‌జిఆర్‌ఎస్ తీరూ అంతే...

సీవిజిల్ యాప్ పనిచేయకపోవడంతో చాలా మంది ఎన్‌జిఆర్‌ఎస్‌ను ఆశ్రయించినా దాని పరిస్థితి అంతే. ఫిర్యాదుతో పాటు ఫోన్ నెంబర్, జిల్లా, రాష్ట్రం, అసెంబ్లీ నియోజకవర్గం వంటి వివరాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. దీని పనితీరును తెలుసుకోవడానికి 'స్కోల్' పోర్టల్ రిపోర్టర్ ఓ ఫిర్యాదు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో కర్నాటక బిజెపి షేర్ చేసిన ఓ వీడియోపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫిర్యాదును పరిష్కరించామంటూ ఆ మరునాడే సమాధానం వచ్చింది. తీరా దానిని పరిశీలిస్తే కర్ణాటక రాష్ట్ర వెబ్‌సైటులో ఫిర్యాదు నమోదు చేయాలని సలహా ఇచ్చారు. కర్నాటక రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెబ్‌సైటులో ఫిర్యాదుల నమోదుకు ఓ ఆప్షన్ ఉంది. అయితే అందులో నమోదైన ఫిర్యాదులను అది నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్‌కే పంపుతుంది. ఏదేమైనా ఎన్నికల కమిషన్‌పై ప్రజల్లో నమ్మకం క్రమేపీ సడలిపోతోంది. గత ఐదు సంవత్సరాల్లో ఎన్నికల కమిషన్‌పై ప్రజలకు ఉన్న విశ్వాసం 51% నుండి 28%కి పడిపోయిందని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ గత నెలలో విడుదల చేసిన ప్రీ-పోల్ సర్వేలో తేలింది.

రాజన్నకి మోడీ ఒక్క రూపాయి ఇవ్వలే

- మాజీ ముఖ్యమంత్రి, గులాబీ దళపతి కేసీఆర్

టీ మీడియా, మే 10,రాజన్న సిరిసిల్ల :
దక్షిణ కాశీగా పేరుందిన రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆలయ అభివృద్ధి కోసం ఒక రూపాయి కూడా ఇస్తామని ప్రకటించలేదని మాజీ ముఖ్యమంత్రి, గులాబీ దళపతి కేసీఆర్ ఆరోపించారు. శుక్రవారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ%శా%. హిందూ ధర్మం అని ప్రగల్భాలు పలికే మోడీ రాజన్న ఆలయానికి ఏమీ ఇవ్వలేదని, ధర్మం కోసం పనిచేస్తామన్న బండి సంజయ్ ఏమీ అడగలేదన్నారు. చేనేత కార్మికులకు రావాలసిన బకాయిలు చెల్లించాలని ప్రశ్నిస్తే తనపై 48 గంటల నిషేధం విధించారన్నారు. మోడీ మరోసారి ప్రధాని అయితే పెట్రోల్ డీజిల్ ధర 400 రూపాయలవుతుందన్నారు. రైతులను పేదలను అన్ని వర్గాలను మోసగించిన బిజెపి, కాంగ్రెస్ లకు మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల పోలింగ్లో ఓటు ఎలా వేస్తారని ప్రశ్నించారు. బిజెపికి కేంద్రంలో అధికారం ఇస్తే విదేశాల నుండి నల్ల డబ్బును తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన మోడీ పదేళ్లు గడిచిన హామీ నిలుపుకోలేదన్నా కాంగ్రెస్కు అధికారం ఇస్తే 15 వేల రూపాయల రైతుబంధు ఇస్తామని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచిన రైతులకు ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి తప్పారన్నారు. మహిళలందరికీ 2500 రూపాయలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని, విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని, రైతు కూలీలకు 12000 ఇస్తామని, పింఛన్లను 4 వేలకు పెంచుతామని ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.డిసెంబర్ 9న 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి 5 నెలలుగా అమలు చేయడం మరిచి ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగస్టు 15వ తేదీన 2 లక్షల రుణమాఫీ చేస్తామని మరో డ్రామాకు తెరలేపారన్నారు. ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. బిజెపి మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లను రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో ఏ రోజు రెప్పపాటు కరెంటు పోకుండా తాము ప్రభుత్వం నదిపామని, ఈ ప్రభుత్వానికి కరెంటు ఇవ్వడం చేతకావడం లేదన్నారు.సాగునీటికి దిక్కేలేదు కనీసం తాగునీరు కూడా అందించని అసమర్థ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ వార ప్రదాయిని గోదావరి జిల్లాలను తీసుకెళ్తామని మోడీ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల రంజాన్ పర్వదినం కోసం ప్రతి ఏడాది ఇచ్చే రంజాన్ తోఫాలు ఈ ప్రభుత్వం అందించలేదన్నారు. రైతులు కష్టించి పండించిన ధాన్యం వర్షం నీటికి తడిసిపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. బండి సంజయ్ కి వినోద్ కు పోలిక ఉందా అని ప్రశ్నించారు. ఆయన మాట్లాడితే కనీసం ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. భారీ మెజార్టీతో వినోద్ కుమార్ ను గెలిపించాలన్నారు.సిరిసిల్ల రాజన్న జిల్లాను రద్దు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నారని, జిల్లా రద్దు కాకుండా ఉండాలంటే పార్లమెంటరీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ను గెలిపిస్తే తాను జిల్లా రద్దు కాకుండా కొట్లాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, చల్మడ లక్ష్మీనరసింహారావు, రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, గూడూరి ప్రవీణ్, రవీందర్రావు, అరుణ తో పాటు పెద్దసంఖ్యలో ప్రజల పాల్గొన్నారు.

ఇచ్చిన నిధులు అవినీతి ఏటీఎంలోకి వెళ్లాయి

- రేవంత్ ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు
- ప్రధాని నరేంద్ర మోదీ



టి మీడియా, మే 10,నారాయణపేట :
లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట సభలో మోదీ గ్యారంటీ అంటే ఏంటో వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. మోదీ గ్యారంటీ అంటే అభివృద్ధి, భద్రత, ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ఠ పెంచడం అన్నారు. మోదీ గ్యారంటీ అంటే ఐదేళ్లలో 3 కోట్ల ఇళ్లు కట్టించడం, 70ఏళ్లు పైబడిన వారికి ఉచిత చికిత్స అందించడం అని చెప్పారు. మోదీ గ్యారంటీ అంటే ఖచ్చితంగా అమలు అవుతుందని తెలిపారు ప్రధాని.ఈ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ధారించే ఎన్నికలన్న మోదీ, గత పదేళ్లలో తెలంగాణకు రూ. లక్షల కోట్లు ఇచ్చామని గుర్తు చేశారు. మేం ఇచ్చిన నిధులు అవినీతి ఏటీఎంలోకి వెళ్లాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే బీఆర్ఎస్ నేతలు జేబులు నింపుకున్నారని మోదీ ఆరోపించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లాగే కాంగ్రెస్ కూడా తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేస్తోందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ హామీలు మరిచి, ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఢిల్లీలో సైతం చర్చ జరుగుతుందన్నారు మోదీ. ఆర్ఆర్ ట్యాక్స్‌లో ఎవరి పేరు చెప్పకుండా రేవంత్ రెడ్డి ఎలా స్పందించారని మోదీ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ యువరాజుకు అమెరికాలో ఓ రాజగురువు ఉన్నాడని, దక్షిణ భారతీయులను ఆఫ్రికన్లతో పోల్చి అవమానిస్తున్నాడు. జాతి వివక్షతతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలకు హిందు దేవుళ్లను పూజించటం, అయోధ్యకు వెళ్లటం నచ్చదన్నారు. హిందువులను రెండో తరగతి పౌరులుగా గుర్తిస్తున్న కాంగ్రెస్.. ఈ దేశాన్ని కులాల వారీగా విభజించాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లను తీసివేస్తామని బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని ప్రదాని మోదీ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను కాపాడేందుకు చౌకీదార్ గా ఉంటానని మోదీ పునరుద్ఘాటించారు.అభివృద్ధికి వ్యతిరేకమైన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. మోదీ శక్తిని పెంచాలంటే మహబూబ్ నగర్ లో బీజేపీ తరపున పోటీ చేస్తున్న డీకే అరుణను గెలిపించాలని కోరారు. ఓ మహిళ అభ్యర్థి అరుణపై ముఖ్యమంత్రి అవమానకరమైన భాషను మాట్లాడుతున్నాడని, దీనికి ఓటుతోనే సమాధానం ఇవ్వాలని మోదీ పిలుపునిచ్చారు.

మరో 2 రోజులు కుండబోత వర్షాలు.. పిడుగులు, ఈదురుగాలులు

టీ మీడియా,మే10,హైదరాబాద్:
తెలంగాణలో విభిన్నమైన వాతావరణం ఉంది. ఒక రోజు ఎండ బాగా కాస్తే.. మరో రోజు వర్షం దంచికొడుతోంది. ఏది ఏమైనా ప్రజలకు మాత్రం ఎండల నుంచి ఉపశమనం దక్కింది. గత రెండ్రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలిపింది. తమిళనాడులో ద్రోణి ఏర్పడి అది తెలుగు రాష్ట్రాలపై చాలా బలంగా విస్తరించిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావం తెలుగు రాష్ట్రాలపై ఉంటుందని.. ముఖ్యంగా తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు కూడా వీస్తాయని అంచనా వేశారు. శుక్రవారం నల్గొండ, యాదాద్రి, సూర్యాపేట, అసిఫాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, హైదరాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో వర్షాలు కురిసే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడుతున్న సమయంలో పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు ఇళ్లకు లేదా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. పిడుగులు ఎప్పుడు, ఎక్కడ పడతాయో ముందే అంచనా వేసి.. వాతావరణ శాఖ అలెర్ట్ ఇస్తుందని.. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని చాలా వరకు తగ్గించొచ్చని వాతావరణ శాఖ చెబుతోంది. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు ఇంట్లో ఉంటే బయటకు రాకపోవడమే మంచిదని సూచిస్తున్నారు.

చంద్రబాబును చిత్తుగా ఓడించండి

- సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- మీటింగ్ మధ్యలోనే వెళ్లిపోయిన కార్యకర్తలు

టీ మీడియా,మే10, మంగళగిరి (ఎపి) :
మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలు నమ్మి మోసపోవద్దని, పథకాలు అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని, చంద్రబాబు గెలిస్తే పథకాలు ఉండవు అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ నుండి వైఎస్ఆర్ సిపి తరఫున పోటీ చేస్తున్న మురుగుడు లావణ్య, గుంటూరు ఎంపీ కి పోటీ చేస్తున్న కిలారి రోశయ్య విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో ఎన్నికల సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి అసెంబ్లీ సీటు బీసీలుదని, అందువల్లే ఎమ్మెల్యే ఆర్కే తో మాట్లాడి బిసి మహిళల అయినా మురుగుడు లావణ్యకు ఇక్కడి కేటాయించామన్నారు. మీకు అందుబాటులో ఉండే స్థానికరాలు, బీసీ మహిళా లావణ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా గుంటూరు పార్లమెంటుకు కిలారి రోశయ్యను గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు దోచుకున్న డబ్బుతో ఓట్లు కొనడానికి వస్తున్నాడని డబ్బులు తీసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 59 నెలల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.2.70 లక్షల కోట్లు 130 సార్లు బటన్ నొక్కి పేదల ఖాతాల్లోకి వేశామన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా నేరుగా వాళ్ళ ఖాతాల్లోకి వేయడం ఇదే తొలిసారి అని అన్నారు. చరిత్ర చూసుకుంటే గతంలో ఏ పాలకులు చేయలేదని అన్నారు. పేదల తలరాతలు మార్చాలంటే వైఎస్సార్సీపీని మరోసారి గెలిపించాలని కోరారు. అదేవిధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల బతుకులను మార్చడానికి ప్రయత్నిస్తున్నానని అన్నారు. ఇది ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేన పార్టీలో కూటమితో వచ్చి అబద్దపు మాటలు చెప్పి గెలవడానికి చూస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని అన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. మరల సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని వారిని ఓడించాలని కోరారు. గతంలో ఏ పాలకులు ఇవ్వని విధంగా రెండు లక్షల ముప్పై ఒక వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వారంతా మీ ముందే సచివాలయాల్లో పనిచేస్తూ ఉన్నారని అన్నారు. నాడు నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పేద ప్రజల కూడా ఇంగ్లీష్ మీడియం చదివే విధంగా తీసుకు రావడం జరిగిందని అన్నారు. ఇది ఓర్వలేని కొంతమంది అడ్డుకుంటున్నారు. రెండు నెలల ముందు పథకాలు బటన్ నొక్కారన్నారు. వాటిని ఆపడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఆ పథకాలు డబ్బులు వస్తాయని అనుకుంటున్నాను అని తెలిపారు. మంగళగిరి అసెంబ్లీ సీటు బీసీలుదని బీసీలకు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ వారు బీసీ వారి మీద అయితే గెలవచ్చు అనే భావంతో ఇక్కడ వారు పోటీ చేస్తున్నారని విమర్శించారు. ఇక్కడ పోటీ చేసే వారిని ఓడించాలని కోరారు.గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య మాట్లాడుతూ ఇక్కడ ఎమ్మెల్యేగా, గుంటూరు పార్లమెంటుకు టిడిపి తరఫున కోట్ల రూపాయలు ఉన్న ధనవంతులు పోటీ చేస్తున్నారని అన్నారు. వారు డబ్బు చూపించి గెలవాలని చూస్తున్నారని వారిని ఓడించాలని కోరారు. ఎంపీగా పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ అమెరికాలో ఉంటారని, నారా లోకేష్ హైదరాబాదులో ఉంటారని అన్నారు. స్థానికంగా ప్రజల మధ్య ఉండే లావణ్యను, తను గెలిపించాలని కోరారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ లోకేష్ కు ఈ రోడ్ సభ పెట్టే దమ్ముందా అని ప్రశ్నించారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు గౌతమ్ బుద్ధ రోడ్డును అభివృద్ధి చేయలేదన్నారు. 2019 ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గౌతమ్ బుద్ధ రోడ్డును అభివృద్ధి చేశానన్నారు. పోలింగ్ తేదీలను కూడా తప్పులుగా మాట్లాడే లోకేష్‌కు తగిన బుద్ధి ఎన్నికల్లో చెప్పాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య మాట్లాడుతూ బీసీ మహిళగా తనకు ఎమ్మెల్యే టిక్కెట్టు కేటాయించిన సిఎం వైఎస్ జగన్‌కు అభినందనలు తెలిపారు. తనను గెలిపిస్తే పేద ప్రజలందరికీ అందుబాటులో ఉంటాననీ, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాంద్రు కమల తదితరులు పాల్గన్నారు.

మీటింగ్ మధ్యలోనే వెళ్లిపోయిన కార్యకర్తలు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సభ పాత బస్టాండ్ సెంటర్లో శుక్రవారం జరిగింది. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతుండగానే ఎక్కువమంది వెనుతిరిగి వెళ్లిపోయారు. ఒక్కొక్కరికి రూ.500 ఇచ్చి తీసుకొచ్చినప్పటికి సభ అయిపోయే వరకు ఉండలేకపోయారు. ముఖ్యమంత్రి ఉపన్యాసం కూడా ప్రజలను ఆకట్టులో లేకపోయింది. స్థానిక సమస్యలను ప్రస్తావించలేదు. కార్యకర్తల్లో నిరుత్సాహం ఏర్పడింది. ఆయన చేసిన పథకాలు, చంద్రబాబు అబద్దాలు చెబుతారని మాత్రమే ఎక్కువసేపు మాట్లాడటం జరిగింది.

సీఎం రేవంత్ రెడ్డికి ఈసీ నోటీసులు

- కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు



OFFICE OF THE CHIEF ELECTORAL OFFICER, TELANGANA
GENERAL ADMINISTRATION (ELECTORAL) DEPARTMENT
5th Floor, BRKR Bhavan, Adarshnagar, Hyderabad - 63

Notice No. 5055/Elect.A/A1/2024 Dated:10.05.2024

Sub: G.A. (Elections) Dept – General Elections to Lok Sabha 2024 – Complaint filed by Prof. M. Sreenivas Reddy, General Secretary, BRS against Sri A.Revanth Reddy and congress party leaders by making personal threatening and demeaning remarks against Sri K.Chandra Sekhar Rao during the public meetings in violation of Model Code of Conduct in the wake of Lok Sabha Election 2024 – Action requested – Notice issued – Reg.

Ref: Prof. M. Sreenivas Reddy, General Secretary, BRS, dt.05.05.2024.

---o---

Whereas, the General Election to the Lok Sabha 2024 has been announced by the Election Commission of India on 16.03.2024 vide ECI note No.ECI/PN/3/2024, dt.16.03.2024 and the provisions of Model Code of Conduct has come into force with immediate effect in Telangana, as per para 40 of the said press note; and

2. Whereas the Chief Electoral Officer, Telangana in the reference cited, has received a complaint dt.05.05.2024 from Prof. M. Sreenivas Reddy, General Secretary, BRS, wherein it has been alleged that Sri A.Revanth Reddy the Chief Minister and Telangana Pradesh Congress Committee President and other Congress party leaders have made personal threatening and demeaning remarks against Sri K.Chandra Sekhar Rao during the public meetings in violation of Model Code of Conduct in the wake of Lok Sabha Election 2024 and requested to take necessary action against Sri A.Revanth reddy in a Star Campaigner for INC for Telangana vide your letter dt.05.04.2024.

3. A copy of the above complaint is commun

ఎక్కడా రాజీపడొద్దు...

సీఈఓ మీనా కీలక ఆదేశాలు

- వ్యూహాత్మకంగా, పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- హెలికాప్టర్‌లను కూడా ఏర్పాటు
- ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

టీ మీడియా,మే10,అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు కౌంట్?డౌన్ స్టార్ట్ అయింది. మరొక మూడు రోజుల్లోనే ఎన్నికలు జరుగుతుండటంతో ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 13న జరుగనున్న ఎన్నికలను ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వ్యూహాత్మకంగా, పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల డీఈవో?లను, ఎస్పీలను ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో కలసి ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ అంశాలను సమీక్షించారు. 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చివరి ఘట్టం ఆసన్నమైందన్నారు. రానున్న మూడు రోజులు ఎంతో కీలకమైనవని, అన్ని జిల్లాల ఎన్నికల యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా ఉంటూ ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా చూడాలన్నారు. ఓటర్లను ప్రలోభపర్చే కార్యక్రమాలకు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ డే కి ముందు ఇదే చివరి వీడియో కాన్ఫరెన్స్ అని, ఏమన్నా అపరిష్కృత అంశాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలని, ప్రక్క రాష్ట్రాల నుండి వచ్చే ఓటర్లకు పోలింగ్ రోజు కూడా వచ్చేందుకు ఎటువంటి ఆటంకాలు కల్పించవద్దన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు చేయవలసిన ఏర్పాట్లను, అనుసరించాల్సిన విధివిధానాలను ఆయన వివరించారు. ఎన్నికల సిబ్బంది నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉద్యోగులందరూ వారికి అప్పగించిన విధులకు తప్పకుండా హాజరయ్యేలా చూడాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలన్నీ వెబ్ కాస్టింగ్ ద్వారా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల నుండి పర్యవేక్షించాలన్నారు. షాడో ఏరియాలో పటిష్టమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ నుండి దూరంగా ఉన్న గ్రామస్తులను తరలించేందుకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.కొన్ని ప్రాంతాలలో హెలికాప్టర్?లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సక్రమంగా వినియోగించుకుంటూ పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు అందరికీ సకాలంలో ఓటర్ స్లిప్స్ అందేలా చూడాలన్నారు. ఈవీఎంలను తరలించే వాహనాలను జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా వాటి కదలికలను గమనించాలన్నారు. బెల్ ఇంజనీర్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో ఈవీఎంల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. 48 గంటల ముందు అంటే 11 తేదీ సాయంత్రం 6 గంటలకు డ్రైడే ప్రారంభమవుతుందని.. డ్రై డేను పటిష్టంగా అమలుపరచాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఏమాత్రం ఎండబారిన పడకుండా క్యూలైన్?లు అన్ని షామియాలతో కవర్ చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కూర్చునేందుకు బెంచీలు, ప్రథమ చికిత్స సేవలు అందుబాటులో ఉంచాలన్నారు.



శాంతి భద్రత విషయంలో డీజీపీ ఆదేశాలు..

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విస్తరణ ప్రణాళికలను పటిష్టంగా అమలుపరచాలన్నారు. పటిష్టమైన ప్రణాళికలు రూపొందించడం ఒక ఎత్తు అయితే, వాటిని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా అమలు పర్చడం మరో పెద్ద టాస్క్ అన్నారు. అమల్లో ఏమాత్రం తేడా వచ్చిన ఊహించిన ఫలితాలు రావన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సూక్ష్మప్రణాళికలను రూపొందించుకుని అమలు పర్చడమే కాకుండా, సమస్యలపై సకాలంలో స్పందిస్తూ, సరైన చర్యలు చేపడితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అనకాపల్లి, కృష్ణా, పల్నాడు, చిత్తూరు జిల్లాలో పలు అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకున్నాయని, భవిష్యత్తులో అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సూక్ష్మ ప్రణాళికలను అమలు చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ సరిహద్దు గల జిల్లాలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ రోజు వాహనాలు, వ్యక్తుల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో గిరిజన ప్రాంతాలతో పాటు పలుచోట్ల చీకటి పడే వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగిందని, అటువంటి పరిస్థితులు ఈ ఎన్నికల్లో పునరావృతం కాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఇసుక తవ్వకాలను ఆపండి : సుప్రీం

టీ మీడియా,మే10, న్యూఢిల్లీ :

ఎపిలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే ఆపేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వెంటనే మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లి అక్కడి పనులను ఆపాలని చెప్పింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సుప్రీం తోసిపుచ్చింది. " మీ చర్యలు అన్ని కాగితాలపైనే ఉన్నాయని, క్షేత్రస్థాయిలో కనిపించవు " అని జస్టిస్ అభరు ఎస్ ఓఖా ఆగ్రహం వ్యక్తం చేశారు.

మతచిచ్చు పెట్టి శాంతిభద్రతలు చెడగొట్టాలని చూస్తున్నారు

టీ మీడియా, మే 10, మహబూబ్‌నగర్ :

హైదరాబాద్‌కు వచ్చే పెట్టుబడులు గుజరాత్‌కు తరలించుకుపోవాలనేది బీజేపీ కుట్ర అని తెలంగాణలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. అభివృద్ధి జరగాలన్నా.. ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్న మతకలహాల వల్లే ఆ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభలో రేవంత్ ప్రసంగించారు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, విమానాశ్రయం, పరిశ్రమలను గత కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని గుర్తు చేసిన రేవంత్.. అవన్నీ వచ్చాకే రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు అమాంతం పెరిగాయన్నారు. "మత కలహాలు లేవు కాబట్టే హైదరాబాద్ ఖ్యాతి అంతర్జాతీయంగా పెరిగింది. గుజరాత్ కంటే హైదరాబాద్ ఖ్యాతి పెరగడంతో దానిని తగ్గించేందుకు కుట్రలు చేస్తున్నారు. మతచిచ్చు పెట్టి శాంతిభద్రతలు చెడగొట్టాలని చూస్తున్నారు. బీజేపీ వాళ్ల మాటలు నమ్మి రాష్ట్రాన్ని ఆగం చేసుకోవద్దు. ఎయిర్‌పోర్టు వరకు మెట్రో తెస్తా. ఆ తర్వాత షాద్‌నగర్ వరకు విస్తరిస్తా. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చేందుకు కృషి చేస్తాం. పాలమూరు బిడ్డకు, ఢిల్లీ సుల్తాన్‌లకు మధ్య జరుగుతున్న పోరు ఇది. షెడ్డుకు పోయిన కారు.. మళ్లీ తిరిగిరాదని చెప్పాను. కారు తుప్పుపట్టిపోయినందువల్లే.. కేసీఆర్ బస్సెక్కి తిరుగుతున్నారు" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి..తల్లికి బిడ్డకు ఆరోగ్యం

- డాక్టర్ అల్లెం అప్పయ్య డి ఏం అండ్ హెచ్ ఓ ములుగు

టీ మీడియా, మే 10,గోవిందరావుపేట:

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి చేయడం ద్వారా తల్లికి బిడ్డకు ఆరోగ్యము కుటుంబానికి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని డి ఏం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మొదటిగా ఇటీవల నిర్మించిన బర్త్ వెయిటింగ్ వార్డుని పరిశీలించి ముందు ఉన్న చెత్తను పిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా వైద్య అధికారి డాక్టర్ చంద్రకాంతిని ఆదేశించడం జరిగింది. తర్వాత ఓపి రిజిస్టర్ ని గర్భిణీ స్త్రీల రిజిస్టర్ అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్స్ ని కూడా పరిశీలించి ఈరోజు డెలివరీ డేట్ ఉన్న మౌనిక అనే గర్భిణికి ఫోన్ చేసి డెలివరీ అయింది లేది తెలుసుకోవడం జరిగింది ఆమె అక్క సమాధానం ఇస్తూ మౌనిక అనే గర్భిణి ఈనెల 8వ తారీఖున వరంగల్లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ ద్వారా మగ బిడ్డకు జన్మనిచ్చింది అని తెలుపగా డి ఎం అండ్ హెచ్ ఓ ఆరోగ్యశాఖ సిబ్బంది నీ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించకుండా ఏం చేస్తున్నారని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నీ సంప్రదించకుండా మీరు ఆత్రుతతో ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించడం జరిగింది ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. దీనివల్ల మీరు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఆమెకు ఆపరేషన్ వల్ల ముందు ముందు అనర్థాలు ఏర్పడే అవకాశం ఉందని వివరించడం జరిగింది. దీని దృష్టిలో పెట్టుకొని సంబంధిత సూపర్వైజర్ లక్ష్మిని మందలించగా ఆమెకు మన ఆశలు ఏఎన్ఎంలు చెప్పినప్పటికీ తల్లి ఊరైన వరంగల్ కు వెళ్లారని వివరించారు ఈ నెలలో 14 డెలివరీలు ఉండగా ఇప్పటివరకు మూడు డెలివరీ లు అయినవి అని వైద్యాధికారి వివరించారు డి ఎం ఎం హెచ్ ఓ కల్పించుకొని వారం రోజుల నుండే గర్భిణీ స్త్రీలకు ఫోన్లు చేసి ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించండి పరిస్థితిని బట్టి ములుగు జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయండి అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది తర్వాత ప్రస్తుతమైతే ప్రతి గ్రామములో జరుగుతున్న ఎన్ఆర్జిఎస్ పనుల స్థలాల్లో ఓఆర్ఎస్ ఆశలు పంచుతున్నారు అది ఇంకా ఉధృతం చేసి రావాలని ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ అనూష సూపర్వైజర్ లక్ష్మి మరియు స్టాఫ్ నర్స్ ఉన్నారు.

ప్రభాకర్‌రావు అరెస్టుకు వారెంట్ జారీ

టీ మీడియా, మే 10,హైదరాబాద్:

తెలంగాణలో సంచలనం సృష్టించిన 'ఫోన్ ట్యాపింగ్ కేసు'లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. సీఆర్‌పీసీ 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు.

సీఎం కేజ్రీవాల్‌కు ఊరట.. మధ్యంతర బెయిల్ మంజూరు

టీ మీడియా,మే10,ఢిల్లీ:

ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి పెద్ద ఊరట లభించింది. సుప్రీంకోర్టు శుక్రవారం (మే 10) కేజ్రీవాల్‌కు జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా.. అందరి వాదనలు విన్న న్యాయస్థానం.. జూన్ 1 వరకు మధ్యంతర విడుదలను మంజూరు చేయబోతున్నామని తెలిపింది. మరోవైపు ఢిల్లీ సీఎం అరెస్ట్‌పై దాఖలైన పిటిషన్‌పై జూలైలో విచారణ జరపాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ డిమాండ్ చేశారు.దీనిపై వచ్చే వారంలో కేజ్రీవాల్ పిటిషన్‌పై చర్చను ముగించేందుకు ప్రయత్నిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. గడువు ముగిసిన తర్వాత లొంగిపోవాల్సిందిగా అరవింద్ కేజ్రీవాల్‌ను కోరాలని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనాన్ని ఈడీ తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ అభ్యర్థించారు. దీనిపై ఢిల్లీ సీఎం జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుందని కోర్టు పేర్కొంది. మధ్యంతర బెయిల్ మంజూరు చేసేటప్పుడు కోర్టు షరతుల గురించి చెప్పేది ఏమీ లేదు.గత విచారణలో, అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. కేజ్రీవాల్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ ఈడీ గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. చట్టాలు అందరికీ ఒకటేనని, లోక్‌సభ ఎన్నికలకు ప్రచారం చేయడం ప్రాథమిక, రాజ్యాంగపరమైన లేదా చట్టబద్ధమైన హక్కు కాదని దర్యాప్తు సంస్థ పేర్కొంది. ప్రచారం కోసం ఏ రాజకీయ నాయకుడికి బెయిల్ మంజూరు కాలేదని దర్యాప్తు సంస్థ తెలిపింది. %ూూూ% అభ్యర్థుల కోసం ప్రచారం చేయడానికి కేజ్రీవాల్‌ను జైలు నుండి అనుమతించడం తప్పుడు సంకేతం ఇస్తుందని కోర్టు పేర్కొంది. అంతకుముందు మంగళవారం, ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని మే 20 వరకు పొడిగించింది.

నరేంద్ర దభోల్కర్ హత్య కేసు నిందితులకు జీవిత ఖైదు

టీ మీడియా,మే10, ముంబయి :



ప్రముఖ హేతువాది, సామాజిక కార్యకర్త, రచయిత నరేంద్ర దభోల్కర్ హత్య కేసులో ఇద్దరు నిందితులకు పూణె కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులను నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ కేసులో నిందితులైన సచిన్ అందూరే, శరద్ కలస్కర్‌లపై హత్య, కుట్ర కేసులను ప్రాసిక్యూషన్ రుజువు చేసిందని, వారికి జీవిత ఖైదు, రూ. 5 లక్షల జరిమానా విధిస్తున్నట్లు అదనపు సెషన్స్ జడ్జి (ప్రత్యేక కోర్టు) పి.పి. జాదవ్ తెలిపారు. సచిన్ అందూరే, శరద్ కలస్కర్‌లు నరేంద్ర దభోల్కర్‌ను కాల్చి చంపినట్లు సిబిఐ వెల్లడించింది. సాక్ష్యాలు లేవంటూ మరో ముగ్గురు నిందితులు ఇఎన్‌టి సర్జన్ తావ్డే, సంజీవ్ పునలేకర్, విక్రమ్ భావేలను నిర్దోషులుగా విడుదల చేసింది.ప్రముఖ హేతువాది, మహారాష్ట్ర రచయిత దభోల్కర్ మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారు. వాటి నిర్మూలనకు, ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు "మహారాష్ట్ర అంధశ్రద్ధ నిర్మూలన సమితి"ని స్థాపించారు. అయితే ఈ సంస్థ కార్యకలాపాలను హిందూ మితవాద సంస్థ సనాతన్ సంస్థ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆయనను 2013 ఆగస్టు 20 మార్నింగ్ వాక్ చేస్తుండగా కాల్చిచంపారు.దభోల్కర్ హత్య తర్వాత 2015 ఫిబ్రవరిలో గోవింద్ పన్సారే, అదే ఏడాది ఆగస్టులో కొల్హాపూర్‌లో ఎం.ఎం. కల్బుర్గిపై కాల్పులు జరిగాయి. 2017 సెప్టెంబర్‌లో బెంగళూరులో తన నివాసం ఎదుట గౌరీ లంకేష్‌ను కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈ నాలుగు కేసుల్లోనూ హిందూ మితవాదసంస్థ కుట్ర ఉన్నట్లు సమాచారం.పూణె పోలీసులు దర్యాప్తు చేస్తున్న ఈ కేసును బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు 2014లో సిబిఐ స్వాధీనం చేసుకుంది. హిందూ మితవాద సంస్థ సనాతన్ సంస్థతో సంబంధం ఉన్న ఇన్‌టి సర్జన్ డాక్టర్ వీరేంద్రసిన్హ్ తావ్డేను 2016 జూన్‌లో అరెస్ట్ చేసింది. అయితే ఈ హత్య సూత్రధారుల్లో తావ్డే ఒకరని ప్రాసిక్యూషన్ వాదిస్తోంది.

డ్రైవర్ నిద్రమత్తుకు ముగ్గురు కార్మికులు మృతి

- 33మందికి గాయాలు

టీ మీడియా,మే10, లఖింపూర్ (పిలిభిత్) :

డ్రైవర్ నిద్రమత్తు ముగ్గురు కార్మికులను బలి తీసుకుంది. ఇటుకబట్టీలో పనిచేసే కూలీలు పిలిభిత్‌లో శుక్రవారం తెల్లవారుజామున మొరాదాబాద్ నుండి లఖింపూర్ ఖేరీకి వాహనంలో వెళుతుండగా, అస్సాం హైవేపై బిజ్నోర్ గ్రామ సమీపంలో డిసిఎం డ్రైవర్ నిద్రపోయాడు. దీంతో డిసిఎం అదుపుతప్పి చెట్టును ఢకొొెది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మఅతి చెందారు. 33 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను డిసిఎం నుంచి బయటకు తీసి జిల్లా ఆస్పత్రికి తరలించారు. డిసిఎంలో తీవ్రంగా ఇరుక్కున్న డ్రైవర్‌ను మూడున్నర గంటలపాటు శ్రమించిన తర్వాత బయటకు తీయగలిగారు. అతడి పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ధ్వంసమైన వాహనాన్ని పోలీసులు బయటకు తీశారు. ప్రమాదం జరిగిన తర్వాత హైవేకి ఇరువైపులా వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న డీఎం, ఎస్పీలు కూడా వైద్య కళాశాలకు చేరుకున్నారు. క్షతగాత్రుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డీసీఎంలో దాదాపు 50 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. గాయపడినవారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రష్యా విమర్శలను తోసిపుచ్చిన అమెరికా

టీ మీడియా,మే10, వాషింగ్టన్ :

భారత సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకుంటుందన్న రష్యా విమర్శలను అమెరికా గురువారం తోసిపుచ్చింది. తాము భారత దేశ లోక్‌సభ ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం లేదని అమెరికాస్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. ప్రపంచంలోని ఏ ఎన్నికల్లో తాము జోక్యం చేసుకోనట్లే.. భారత్ ఎన్నికల్లోనూ జోక్యం చేసుకోవడం లేదని అన్నారు. భారత దేశ ప్రజలు తీసుకోవాల్సిన నిర్ణయమని రోజువారీ మీడియా కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారు. వాషింగ్టన్ పోస్ట్‌లో ప్రచురితమైన వార్తాకథనం పూర్తిగా ఆరోపణలతో నిండి ఉందని అన్నారు. జ్యూరీ నిర్ధారించేంతవరకు అవి ఆరోపణలేనని అన్నారు. వాటిపై మాట్లాడనని, చట్టపరమైన వ్యవహారం కొనసాగుతుందని అన్నారు.భారత ఆంతరంగిక వ్యవహారాల్లో, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో అమెరికా జోక్యం చేసుకుంటోందని రష్యా విమర్శించిన సంగతి తెలిసిందే.

ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వగ్రామాలకు రైళ్లు, బస్సులు కిటకిట

టీ మీడియా, మే 10,హైదరాబాద్:

ఏపీలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో నివసించే ఏపీ వాసులంతా తమ స్వగ్రామాలకు తరలివెళ్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.. ఒక్క ఓటుతో తలరాతలు మారుతుంటాయి. అంతటి విలువైన ఓటును నిర్లక్ష్యం చేయవద్దంటున్నారు హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. అయినా.. రాష్ట్ర భవిష్యత్ కోసం ఎలాగైనా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. నిజాయతీ, విలువలు ఉన్న నాయకులకే పట్టం కడతామని చెబుతున్నారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. మరి కొందరు సొంత వాహనాల్లో వెళ్తున్నారు. దీంతో నగరమంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే వారితో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగ్‌రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది.

రెండు వేల ప్రత్యేక బస్సులు..

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్ఆర్టీసీ సుమారు 2 వేల ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. ప్రయాణికుల రద్దీ మేరకు టీఎస్ఆర్టీసీ బస్సులు నడపనుంది.

బీజేపీ అభ్యర్థి గెలుపు ఖరారయ్యింది

- భారీ మెజార్టీ కోసమే మా ప్రయత్నం
- కేంద్రమంత్రి డా. యల్ మురుగన్

టీ మీడియా, మే10, వనపర్తి బ్యూరో :

బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా నిర్వహించబోయే విజయ సంకల్ప సభ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన మండల అధ్యక్షులు సమావేశంలో కేంద్రమంత్రి డా.ఎల్.మురుగన్ మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ లక్ష్యం అప్ కీ బార్ చార్ సవ్ పార్ సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం ఉండనున్నదని బిజెపి గెలుపు ఎప్పుడో ఖరారు అయిపోయిందని మెజార్టీ దిశగా రేపు విజయ సంకల్ప సభ నిర్వహిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో 400 కు పైగా రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు బిజెపి గెలవబోతుందని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడిపోతుందని ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారని తప్పుడు ఆరోపణలు మార్ఫింగ్ వీడియోలతో అడ్డంగా దొరికిపోయి తెలంగాణ రాష్ట్ర ప్రజల గౌరవాన్ని మూసి పాలు చేశాడని నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో భరత్ ప్రసాద్ గెలుపుతో వనపర్తి ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ మామిడి ప్రాసెసింగ్ యూనిట్లతో మామిడి రైతులకు అధిక ఆదాయం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో యువతకు ఉపాధి అవకాశాలు దొరకనున్నాయని శనివారం జరగబోయే బిజెపి అగ్రనేత కేంద్ర హోం సహకార శాఖ అమిత్ షా విజయ సంకల్ప సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జక్కా రఘునందన్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి కండి హరి ప్రసాద్, అక్కల రామన్ గౌడ్, జ్యోతి రమణ, వెంకటేశ్వర్ రెడ్డి, సీతారాములు, కుమారస్వామి, బాశెట్టి శీను, చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు, బోయల రాము, శివారెడ్డి, మనీ వర్ధన్ సాగర్,అశ్విని రాధా, సుమిత్రమ్మ, రాఘవేందర్ గౌడ్, రవి నాయక్, బచ్చు రాము, సంభ వెంకటేష్, నారాయణ, నవీన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తిరుపతయ్య, అజయ్, వెంకటస్వామి, ఆంజనేయులు, ఖలీల్, ఓం ప్రకాష్ చారి తదితరులు పాల్గొన్నారు.

పూలమాలతో నివాళులు అర్పించిన చిన్నారెడ్డి

టీ మీడియా, మే 10, వనపర్తి బ్యూరో :

నర్సింగాయి పల్లిలో అనారోగ్యంతో మరణించిన రామేశ్వరమ్మా మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన రాష్ట్ర ప్రణాళిక సం

బీజేపీ గేమ్ ప్లాన్ వర్కౌట్ అవుతుందా..?

- అసద్‌ను ఓడించడం సాధ్యమేనా..?
- అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి గెలిచిన ఎంఐఎం
- వ్యూహాత్మకంగా మాధవి లత అభ్యర్థిత్వం ఖరారు..

టీ మీడియా, మే 10,హైదరాబాద్:

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి దేశంలో 400 సీట్లు సాధించే లక్ష్యంతో బీజేపీ వ్యూహాలకు పదునుపెడుతోంది. ఇప్పటికే రాష్ట్రాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పార్టీ రాష్ట్ర నాయకులకు దిశానిర్దేశం చేసింది. ఇటు తెలంగాణలోనూ డబుల్ డిజిట్ పార్లమెంటరీ స్థానాల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే తక్కువలో తక్కువ 10 స్థానాలు గెలవాలన్నది కమలనాథుల లక్ష్యం. పార్టీ బలహీనంగా ఉన్న లోక్‌సభ నియోజకవర్గాలపై బీజేపీ ఇప్పటికే స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా దశాబ్దాలుగా తమకు అందని ద్రాక్షగా ఉన్న హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంపైనా కమలనాథులు కన్నేశారు. హైదరాబాద్‌లో కాషాయ జెండా ఎగురవేసేందుకు కమలనాథులు సైలెంట్‌గా గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టేశారు. దీని కోసం వారు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.హైదరాబాద్ నియోజకవర్గం మొదటి నుంచీ మజ్లీస్ పార్టీ (ఎంఐఎం)కి కంచుకోటగా ఉంది. ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ వరుసగా నాలుగుసార్లు ఇక్కడ నుంచి ఎంపీగా గెలిచారు. 2004 నుంచి ఈ నియోజకవర్గానికి అసద్ ప్రాతినిధ్యంవహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి జే భగవంత్ రావుపై 2.82 లక్షల కోట్ల మెజార్టీతో అసదుద్దీన్ విజయం సాధించారు. నాటి ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీకి 5.17 లక్షల ఓట్లు దక్కగా.. డాక్టర్ భగవంత్ రావుకు 2.35 లక్షల ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి పీ శ్రీకాంత్‌కు 63 వేల ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్‌కు 49 వేల ఓట్లు దక్కాయి. 2014 ఎన్నికల్లోనూ డాక్టర్ భగవంత్ రావుపై 2.02 లక్షల ఓట్ల మెజార్టీతో అసద్ గెలుపొందారు. నాటి ఎన్నికల్లో అసద్‌కు 5.13 లక్షల కోట్లు దక్కగా, భగవంత్ రావుకు 3.11 లక్షల కోట్లు, కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణా రెడ్డికి 49 వేలు, బీఆర్ఎస్ అభ్యర్థి రషీద్ షరీఫ్‌కు 37 వేల ఓట్లు వచ్చాయి. అంతకు ముందు 2009 ఎన్నికల్లో అసదుద్దీన్ 1.13 లక్షల ఓట్ల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి జహీద్ అలీ ఖాన్‌పై విజయం సాధించారు. నాటి ఎన్నికల్లో అసద్‌కు 3.08 లక్షల ఓట్లు దక్కగా.. జహీద్ అలీ ఖాన్ (టీడీపీ)కు 1.94 లక్షల ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పీ.లక్ష్మణ్ రావు గౌడ్‌కి 93 వేల ఓట్లు, బీజేపీ అభ్యర్థి సతీష్ అగర్వాల్‌కు 75 వేల ఓట్లు పోల్ అయ్యాయి.

1984 నుంచి ఒవైసీల అడ్డా

ముస్లీం ఓటర్లు 35 శాతానికి పైగా ఉండే హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుంచే ఎంఐఎం హవా నడుస్తోంది. ఎంఐఎం మాజీ చీఫ్, అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 1984 నుంచి వరుసగా ఆరుసార్లు ఈ నియోజకవర్గ ఎంపీగా గెలిచారు. 2004 నుంచి అసదుద్దీన్ ఒవైసీ వరుసగా నాలుగు సార్లు హైదరాబాద్ ఎంపీగా ప్రాతినిధ్యంవహిస్తున్నారు. సుల్తాన్ సలావుద్దీన్, అసద్ ఇద్దరూ 1984 నుంచి ఇప్పటి వరకు 10సార్లు హైదరాబాద్ నుంచి వరుసగా ఎంపీగా గెలుస్తున్నారు. 1996లో బీజేపీకి చెందిన ఎం.వెంకయ్య నాయుడు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీచేసి 73,273 ఓట్ల తేడాతో సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ చేతిలో ఓటమిచెందారు. 1999లో బీజేపీ అభ్యర్థి బద్దం బాల్ రెడ్డి ఓడినా..నాటి ఎన్నికల్లో సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీకి గట్టిపోటీ ఇచ్చారు.ఆ ఎన్నికల్లో సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ కేవలం 60,821 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆయనకు 4.48 లక్షల ఓట్లు దక్కగా.. బద్దం బాల్ రెడ్డికి 3.87 లక్షల ఓట్లు పోల్ అయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి కొండా లక్షా రెడ్డి 2 లక్షలకు పైగా ఓట్లు సాధించారు. 2004 నుంచి 2019 వరకు అసద్‌కు దక్కుతున్న మెజార్టీ పెరుగుతూనే ఉంది.

అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి గెలిచిన ఎంఐఎం

ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఎంఐఎంను ఓడించడం అంత ఈజీ కాదన్న విషయం కమలనాథులకు బాగా తెలుసు. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలు బీజేపీలో ఆశలు రేకెత్తిస్తున్నాయి. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మలక్‌పేట్, కార్వాన్, గోషా మహాల్, ఛార్మినార్, చాంద్రాయణ్‌గుట్ట,

యాకత్‌పురా, బహదూర్‌పురా అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గోషా మహల్‌లో రాజా సింగ్ (బీజేజీ) మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాలను ఎంఐఎం కైవసం చేసుకుంది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో ఎంఐఎం గెలుపు కోసం చాలా శ్రమించాల్సి వచ్చింది.యాకుత్ పురా నియోజకవర్గంలో ఎంబీటీ అభ్యర్థి అమ్జదుల్లా మీద కేవలం 810 ఓట్లతో ఎంఐఎం విజయం సాధించింది. నాంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ మీద ఎంఐఎంకు దక్కిన మెజార్టీ 2,175 ఓట్లు మాత్రమే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మునుపటితో పోల్చితే ఎంఐఎం మెజార్టీ బాగా తగ్గాయి. అక్బరుద్దీన్ ఒవైసీ గెలిచిన చాంద్రాయణ గుట్ట మినహా మిగిలిన ఆరు నియోజకవర్గాల్లోనూ 201 కంటే ఎంఐఎంకి మెజార్టీ తగ్గింది. పాతబస్తీలో విజయం కోసం ఎంఐఎం ఇలా కష్టపడాల్సి రావడం ఇదే తొలిసారి. ఏకపక్షం అనుకున్న చోట గెలుపు కోసం ఇలా చెమటోడ్చాల్సి రావడం ఎంఐఎం నేతలకు కూడా మింగుడు పడని పరిణామం. ఓటింగ్ శాతం తక్కువగా నమోదుకావడంతో ఎంఐఎం అభ్యర్థులు కేవలం 35-40 శాతం ఓట్లతోనే విజయం నమోదుచేసుకున్నారు. పాతబస్తీలో తమ పార్టీకి ఓటింగ్ శాతాన్ని పెంచుకుని ఎంఐఎం జోరుకు బ్రేక్ వేయాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు.రాజకీయాల్లో ప్రత్యర్థుల బలహీనతలే మనకు ప్లస్ అవుతాయి. అందుకే పాతబస్తీలో ఎంఐఎం నేతల మధ్య అసఖ్యతను సొమ్ము చేసుకోవాలని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అలాగే ఎంఐఎం, ఎంబీటీల మధ్య నెలకొన్న రాజకీయ వైరం తమకు కలిసొస్తుందని ఆశిస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఐఎం నేతల మధ్య అసఖ్యత బయటపడింది. ఇదే అదునుగా గట్టిగా ప్రయత్నిస్తే సాధ్యంకానిది ఏమీ ఉండదంటూ హైదరాబాద్‌లో తమ సత్తా చాటేందుకు కిందిస్థాయి నేతలకు బీజేపీ పెద్దలు దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ కింది స్థాయి నేతల మధ్య అసఖ్యతకు తావు లేకుండా ఆ పార్టీ నేతలు జాగ్రత్తపడుతున్నారు. అలాగే గత కొన్ని నెలలుగా నియోజక పరిధిలో వివిధ రకాల కార్యక్రమాలను ఆ పార్టీ నిర్వహిస్తోంది. పార్లమెంట్ ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. హైదరాబాద్ నియోజక వర్గాల్లో రెగ్యులర్‌గా పర్యటిస్తున్నారు.

వ్యూహాత్మకంగా మాధవి లత అభ్యర్థిత్వం ఖరారు..

హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా కొంపెల్ల మాధవి లతను ఎంపిక చేయడం కూడా ఈ వ్యూహంలో భాగమేనని తెలుస్తోంది. మాధవి లత హైదరాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్స్ 'విరించి' ఛైర్మన్. హైదరాబాద్ పాతబస్తీలోనే ఆమె పుట్టిపెరిగారు. నిజాం కాలేజీలో డిగ్రీ, కోటిలోని ఉమెన్స్ కాలేజీలో పొలిటిల్ సైన్స్‌లో పీజీ చేశారు. బలమైన హిందూ భావజాలం ఆమెది. హిందూ మత కార్యక్రమాల్లో ఆమె చురుగ్గా పాల్గొంటారు. హైదరాబాద్ నియోజకవర్గంలో హిందువుల ఓట్లను పోలరైజ్ చేసేందుకు ఆమెకున్న ఇమేజ్ దోహదపడుతుందని స్థానిక బీజేపీ నేతలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ప్రధాని మోదీ క్రేజ్ కూడా బీజేపీకి పెద్ద ప్లస్ అవుతుందని ధీమా వ్యక్తంచేస్తున్నారు.అదే సమయంలో లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్, లతామా ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్‌లో మాధవి లత పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన సేవా కార్యక్రమాలతో ముస్లీం మహిళా సంఘాలకు కూడా దగ్గరయ్యారు. నారీశక్తిని ఆస్త్రంగా ప్రయోగిస్తే పాతబస్తీలో ఎంఐఎం జోరుకు అడ్డుకట్ట వేయొచ్చని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ట్రిపుల్ తలాఖ్ రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళల్లో తమ పార్టీ పట్ల ఏర్పడిన సానుకూలత రానున్న ఎన్నికల్లో తమకు కలిసొస్తుందని కమలనాథులు అంచనావేస్తున్నారు. అసదుద్దీన్ ఒవైసీ కూడా సై అంటే సై అంటున్నారు. హైదరాబాద్‌లో బీజేపీని ఎదుర్కొనేందుకు తాను సిద్ధమని ఆయన ఇది వరకే ప్రకటించారు.

విద్యాశాఖ కమీషనర్ పై చర్య తీసుకోవాలి

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

టీ మీడియా, మే 10,గోవిందరావుపేట:

టెట్ పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమిషనర్ పై చర్య తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామా మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ ను ఆ బాధ్యతలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గత సెప్టెంబర్లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్ పై ఎస్సీటిఈ వివరణ తీసుకోవాలని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పదేపదే ప్రాతినిధ్యాలు చేసిన దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ వ్రాసి రహస్యంగా ఉంచారని, ప్రధానోపాధ్యాయులకు, పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8 న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని పాఠశాల విద్యా కమీషనర్ వైఖరి సరైంది కాదన్నారు . ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నేత్రుత్వంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఈ నెల 3న జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సిటిఇ) సభ్య కార్యదర్శి కెషాంగ్ వై శర్పా తో జరిగిన సమావేశంలో పి ఎస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదని రాతపూర్వకంగా ఇచ్చిన వివరణ ఉత్తర్వుల కాపీని ఎమ్మెల్సీ కి అందజేసే వరకు రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ బయటికి వెలువరించక పోవడం, సంఘ నేతలు అడిగిన చెప్పకపోవడం శోచనీయం అన్నారు. మూడు సంవత్సరాలుగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని, విద్యాశాఖలో వేలాది కోర్టు కేసులు పడటానికి కమీషనర్ అసమర్థ వ్యవహార సరళే కారణమని ఆరోపించారు. కమీషనర్ ను తక్షణమే ఆ బాధ్యతలనుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ముగిసేలోగా ఎస్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్ ను నియమించాలని మోడల్ స్కూల్స్, గురుకులాల్లో వేసవి సెలవులు ముగిసేలోగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు వాయిదాల డిఎ లను విడుదల చేయాలని, గత పిఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి ఎల్ దస్రు, తాడువాయి ప్రధాన కార్యదర్శి సుతారి పాపారావు ,ఏటూరు నాగారం అధ్యక్షులు పత్తిరి కిరణ్ ,ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ కన్వీనర్ గట్టి సురేందర్, ముంద్రాతి శ్రావణ్ కుమార్,అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పోస్టల్ అధికారులపై సీబీఐ కేసు

టీ మీడియా, మే 10,హైదరాబాద్, :

పోస్టల్ హెడ్‌క్వార్టర్స్‌లో లంచం తీసుకున్నారన్న ఆరోపణలపై ముగ్గురు పోస్టల్ అధికారులపై సీబీఐ కేసు నమోదు చేసింది. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్, మరో రెండు మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుల నియామకాలకు విషయంలో సదరు అధికారులు లంచం తీసుకున్నట్టు సీబీఐ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు 10మంది కంటింజెంట్ లేబర్‌లను ఎంటీఎస్‌గా నియామకాలు జరిపిన అంశంపై విచారణ చేపట్టారు.ఈక్రమంలో ఇద్దరు కంటింజెంట్ లేబర్ల నుంచి రూ. 25 లక్షలు లంచం తీసుకున్నట్లుగాను అధికారులపై సీబీఐ అభియోగాలు మోపింది. 2022 జూలై 16న రూ.2 లక్షలు, అదే సంవత్సరం జూలై 26న రూ.1 లక్ష ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాలలో సీబీఐ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుంచి లభ్యమైన పత్రాలపై దర్యాప్తు వేగవంతం చేసినట్లు సీబీఐ అధికారులు వివరించారు.

మారనున్న మరో నగరం పేరు..

- సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటన

టీ మీడియా, మే 10,ఉత్తరప్రదేశ్ :

మరో నగరం పేరును కూడా మార్చాలని యోగి ఆదిత్యనాథ్ సర్కారు యోచిస్తోంది. దీనికి సంబంధించి ఆయన కీలక ప్రకటన చేశారు. నరేంద్ర మోదీ సర్కారు కేంద్రంలో మూడోసారి అధికారంలో వస్తే అక్బర్‌పూర్ నగరం పేరును మార్చేస్తామని ఆయన తెలిపారు. ఆ నగరం పేరును ఉచ్చరిస్తే చెడు రుచి వస్తోందని.. ఇవన్నీ మారిపోతాయని హామీ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత బానిసత్వ గుర్తులను చెరిపేసి, భారత సంస్కృతికి పెద్దపీట వేయాలన్న ప్రధాని మోదీ పిలుపు మేరకు దీనిపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే.. అక్బర్‌పూర్ పేరు మార్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ మొఘల్ చక్రవర్తి అక్బర్ పేరిట ఉన్న అక్బర్‌పూర్ నగరం పేరును మారుస్తామని యోగీ ప్రకటించడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.అక్బర్‌పూర్‌తో పాటు అలీఘడ్, అజంఘడ్, షాజహాన్‌పూర్, ఘజియాబాద్,ఫిరోజాబాద్, ఫరూఖాబాద్, మొరదాబాద్ పేర్లను మార్చాలన్న డిమాండ్లను యోగి ఆదిత్యనాథ్ పరిశీలనలో ఉన్నాయి. 2017లో యూపీ సీఎంగా యోగి ఆదిత్యనాథ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం.. యూపీలోని పలు రోడ్లు, పార్కులు, భవంతులు, కూడళ్ల పేర్లను మార్చారు. వీటిలో చాలా వాటికి మాజీ ప్రధాని వాజ్‌పేయి పేరు పెట్టారు. ఒక్క లక్నోలోనే అటల్ బిహారి వాజ్‌పేయి రోడ్, అటల్ చౌరాహ, అటల్ బిహారి వాజ్‌పేయి కాన్ఫెరెన్స్ సెంటర్, అటల్ సేతు, అటల్ బిహారి కల్యాణ మండపం పేరు పెట్టారు.ఇటీవల ఆ రాష్ట్రంలోని ముఘల్‌సరాయ్ రైల్వే స్టేషన్ పేరును దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్‌గా పేరు మార్చడం తెలిసిందే. 2019లో కుంభమేళాకు ముందు అలహాబాద్ పేరును ప్రయాగ్‌రాజ్‌గా పేరు మార్చారు. అలీఘడ్, హరిఘడ్ పేరు మార్పునకు ఆయా మున్సిపాలిటీలు నిర్ణయం తీసుకున్నాయి. మెయిన్‌పురి పేరును మాయాపురి, ఫిరోజాబాద్ పేరును చంద్రా నగర్‌గా మార్చాలన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి.

ట్రినిటీ డిగ్రీ కళాశాల పై చర్యలు తీసుకోవాలి బీవిసికి వినతి

టీ మీడియా,మే 10,గోదావరిఖని :

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అనుమతులు లేని ట్రినిటీ డిగ్రీ కళాశాల పై చర్యలు తీసుకోవాలని,దోస్తు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని శాతవాహన యూనివర్సిటీ ఉపకులాపతికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ...రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల అనుమతులు పొందడానికి ముందుగా ఒక భవనాన్ని తీసుకొని, అనుమతులు పొందిన తర్వాత వేరే భవనంలో నిబంధనలకు విరుద్ధంగా కళాశాలను కొనసాగిస్తున్నారని, ఈ యొక్క డిగ్రీ కళాశాలను వేరే భవనానికి తరలించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇన్స్పెక్షన్ వచ్చే అధికారులు ముడుపులకు ఆశపడి ఆ కళాశాలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని, ఆ యొక్క కళాశాలకు కనీస సదుపాయాలు మరియు ఫైర్ సేఫ్టీ, అనుమతులు లేవని, కనీసం 8000 స్క్వేర్ ఫీట్స్ కూడా లేదని, అదేవిధంగా కళాశాలకు ఇరువైపులా పెట్రోల్ పంపులు ఉన్నవని, షాపింగ్ కాంప్లెక్స్ పైన మూడవ అంతస్తులో ట్రినిటీ కళాశాలను నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.అదే విధంగా అనుమతులు లేని కళాశాలకు దోస్తు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఆయన అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలి

- జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

టీ మీడియా, మీడియా 10, వనపర్తి బ్యూరో :

రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు , డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి స్టేట్ ఏఐపిసి కోఆర్డినేటర్,ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లలో 5 ఇప్పటికే అమలు చేస్తుంది అని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి డా. మల్లు రవిని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ గ్రామంలో ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇప్పిస్తాం, పెన్షన్స్, రేషన్ కార్డ్స్ ఎన్నికల తరువాత ఇస్తాము అని తెలిపారు ఈ సారి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అత్యధిక స్థానాలు గెలిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారు అని చెప్పారు. తప్పకుండా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దౌడ భాస్కర రావు, బొజ్జయ్య, శీను, వెంకటయ్య, దాసు, నరసయ్య, రషీద్, వెంకటయ్య, కాంగ్రెస్ పెద్దలు ,గోపాల్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి గణేష్ గౌడ్, ఉమ్మడి గోపాల్ పేట మాజీ జెడ్పిటిసి ఆర్ రాజేశ్వర్ రెడ్డి, ఉమ్మడి గోపాల్ పేట మాజీ ఎంపీపీ జానకిరామ్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్, రేవల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఎంపిటిసి అంజనమ్మ, రాములు, కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ , మండల కాంగ్రెస్, జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల ప్రవీణ్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, వనపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటనారాయణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, రాగి వేణు, రాములు, కౌన్సిలర్ పరశురాం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్, ఏన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, చెన్నరాములు, కోళ్ల వెంకటేష్, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న, మైనారిటీ యూత్ నాయకులు ఇర్ఫాన్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్షయ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, దిలీప్ రాము, రవి, నవీన్ నాయకులు పాల్గొన్నారు.

పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆదిత్య రెడ్డి

టీ మీడియా, మే 10, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజనగరం వార్డుకు చెందిన మాల చిన్న నారాయణ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఏఐసీసీ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, పెద్దమందడి సింగల్ మాజీ ప్రెసిడెంట్ మొగిలి సత్య రెడ్డి , వార్డు మాజీ సర్పంచ్ సిహెచ్ కృష్ణయ్య, వాడు అధ్యక్షుడు జి రామకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ సంజీవ సాగర్ , వార్డు మాజీ అధ్యక్షుడు కొత్త గొల్ల శ్రీనివాసులు, వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి కురుమూర్తి , సింగల్ డైరెక్టర్ రొట్టెల అంజి , రాధాకృష్ణ , కడారి రమేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ చరణ్ , మిగతా సీనియర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు రావడం జరిగింది.

కుల గణనపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం

- రాచాల యుగంధర్ గౌడ్

టీ మీడియా, మే 10, వనపర్తి బ్యూరో :

దేశ వ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా రాచాల మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ప్రధానిగా ఓబీసీకి చెందిన మోడీ ఉన్నప్పటికీ బీసీలకు న్యాయం జరగలేదన్నారు.తెలంగాణలో కాంగ్రెస్‌కు, దేశవ్యాప్తంగా 'ఇండియా' కూటమికి బీసీలంతా స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారన్నారు.దేశంలో మొదటిసారి ఓబీసీ ప్రధానిగా మోడీ గుర్తింపు పొందారని, కానీ ఓబీసీ డిమాండ్లలో ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని, బీజేపీ పాలనలోనే బీసీలకు ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు.కాంగ్రెస్ నేతృత్వంలోనే బీసీల ఆకాంక్షలు నెరవేరుతాయని, అందుకోసం ఆ కూటమిని అధికారంలోకి తేవడానికి బీసీ శ్రేణులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీసీలు వారి లక